# సీమ వార్త

తెలుగు దినపత్రిక

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

పేజీలు : 4 శుక్రవారం 15 మే 2026

## లోకేష్‌కు స్వాగతం పలికిన నిమ్మల.



గోరంట్ల మే 14 సీమ వార్త.


పుట్టపర్తి జిల్లా కేంద్రం వద్ద శుక్రవారం కేంద్రమంత్రి రాజ్ నాథ్ సింగ్, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ప్రారంభిస్తున్న యుద్ధ విమానాల తయారీ పరిశ్రమ కార్యక్రమానికి హాజరై ఎందుకు వస్తున్నా మంత్రి నారా లోకేష్ కు మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప పుట్టపర్తి విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికారు.

## "స్వర్ణ"కాసులు కాజేసిన... టీచర్ "స్వర్ణ"లత ఔట్..!!

ఉద్యోగంలో ఉంటూ కుటుంబ సభ్యుల పేరిట ఫీజు రియంబర్స్మెంట్ కాల్ చేయడంపై అధికారుల కన్నెర్ర.

ప్రభుత్వ ఉపాధ్యాయురాలు స్వర్ణలతను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించిన అధికారులు.

పెనుకొండ మే 14 సీమవార్త.



అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

పేజీలు : 4 బుధవారం 29 ఏప్రిల్ 2026

సర్కార్ "స్వర్ణ" కాసులుపై... బడి పంతులు కన్ను..!!



పెద విద్యార్థులకు అందాల్సిన ఫీజ్ రియింబర్స్ మెంట్,సర్కార్"స్వర్ణ"కాసులపై బడిపంతుల కన్ను అన్న శీర్షిక ఏప్రిల్28 న సీమవార్తలో వార్త ప్రచురితమైంది. ఈ సందర్భంగా ఉన్నతాధికారులు పరిశీలించి స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న స్వర్ణలత హిందీ టీచర్ ను బుధవారం సస్పెండ్ చేసినట్లు జీవో జారీ చేశారు.హిందీ ఉపాధ్యాయురాలు స్వర్ణలత పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో హింది ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్నారు.ఈమె కుమారుడు పేమ్ కుమార్ తన బీటెక్ చదువు కోసం ప్రభుత్వం నుండి తీసుకున్న ఫీజ్ రీయింబర్ మెంట్ పై సంబంధిత డీవైఈఓ జాన్ రెడ్డప్ప ఏప్రిల్ 28 న ఆమెను ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విచారించారు.తదుపరి విచారణను ఉన్నతాధికారులకు పంపించారు.తల్లి ప్రభుత్వ ఉద్యోగి అయినప్పటికి కుమారుడు ప్రేమ్ కుమార్ సంబంధిత తహసిల్దార్ కార్యాలయంలో ఇన్కమ్ సర్టిఫికెట్, తెల్ల రేషన్ కార్డ్ (నంబర్ ఆర్ ఏపీ 12810021077 ) తీసుకున్నారు.పై అధికారుల విచారణలో స్వర్ణలత ఉద్యోగస్తురాలు అయినప్పటికి సంబంధిత సర్టీపికేట్లతో తన కుమారుడు ఫీజు రీయింబర్స్మెంట్ తీసుకోవడం చట్టరిత్యానేరం రుజువు కావడంతో ఆమెను ఉద్యోగం నుండి సస్పెండ్ చేసినట్లు జీవో జారీ చేశారు. పై విషయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలతను వివరణ కోరగా హిందీ ఉపాధ్యాయురాలు స్వర్ణలత సస్పెండ్ అయినట్లు తమకు జీవో వచ్చిందని తెలియజేశారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించండి

....పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి

.....పుట్టపర్తిలో సుస్మిత క్లినిక్ ను ప్రారంభించిన పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి.

పుట్టపర్తి మే 14 సీమ వార్త.








పుట్టపర్తి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన సుస్మిత క్లినిక్‌ను పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి గురువారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా క్లినిక్ నిర్వాహకులు పద్మావతి ,శ్రీనివాసులు కుమార్తె డాక్టర్ సుస్మిత క్లినిక్ తో పాటు మందులు దుకాణాన్ని ల్యాబ్ ను ఎమ్మెల్యే సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు .అక్కడికి విచ్చేసిన ఎమ్మెల్యే, మాజీమంత్రికి పుట్టపర్తి మునిసిపాలిటీకి చెందిన కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం క్లినిక్‌లో అందుబాటులో ఉంచిన వైద్య సేవలను పరిశీలించిన వారు, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఒలిపి శ్రీనివాసులు, ఎల్ఐసి నరసింహులు, పద్మావతి,శ్రీనివాసులు , యశోద, రాయుడు, నాయుడు ,పిసి గంగన్న , శ్రీరాములు , ప్రేమానాథ్ రెడ్డి ,స్థానిక నాయకులు, వైద్య సిబ్బంది, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.



# ఆన్‌లైన్ మందుల విక్రయాలకు వ్యతిరేకంగా మే 20న సమ్మె

.... గోరంట్లలో నిరసన తెలిపిన కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నేతలు.

గోరంట్ల మే 14 సీమ వార్త.

ఆన్‌లైన్‌లో మందుల విక్రయాలను నివారించడంతో పాటు పలు కీలక డిమాండ్ల సాధన కోసం అఖిల భారత కెమిస్టుల సమాఖ్య (AIOCD) పిలుపుమేరకు ఈ నెల 20న (బుధవారం) చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మెకు గోరంట్ల కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ ఆల్ ఇండియా సమ్మెకు సంబంధించిన వివరాలను తెలియజేసేందుకు గురువారం సంఘం నాయకులు విలేకరుల సమావేశంలో శ్రీ సత్యసాయి జిల్లా కెమిస్ట్స్ & డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ గోరంట్ల మండల శాఖ వారు మీడియాతో మాట్లాడుతూ.. ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్, మరియు ఆంధ్రప్రదేశ్ కెమిస్ట్స్ & డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ పిలుపు మేరకు మే 20, 2026న జిల్లావ్యాప్తంగా మందుల దుకాణాలు మూసివేసి సమ్మెను జయప్రదం చేయనున్నట్లు పిలుపునిచ్చారు

– ఆన్‌లైన్‌లో ఎలాంటి నియంత్రణ లేకుండా జరుగుతున్న మందుల అమ్మకాలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే నిలిపివేయాలన్నారు.

**– కార్పొరేట్ డిస్కౌంట్లకు కళ్లెం:** కార్పొరేట్ సంస్థలు మందుల కొనుగోలుపై ఇస్తున్న అధిక డిస్కౌంట్లను నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ విధానాల వల్ల ఎన్నో ఏళ్లుగా నమ్ముకున్న వృత్తిలో చిన్నపాటి మందుల వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నమని వారు వాపోయారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న నకిలీ మందుల అమ్మకాలను పూర్తిగా నివారించాలనీ, ఇందులో భాగంగా తీసుకువచ్చిన జి ఎస్ ఆర్ 220 (తేదీ 26-03-2020) నిబంధనను తక్షణమే ఉపసంహరించుకోవాలన్నారు.



– ఒక్కరోజు సమ్మె కారణంగా అత్యవసర మందుల కోసం రోగులకు, ప్రజలకు కలగబోయే అసౌకర్యానికి తాము చింతిస్తున్నామని, తమ న్యాయమైన పోరాటాన్ని అర్థం చేసుకుని ప్రజలు సహకరించాలని కోరారు. ముందుస్తుగా మందులను కొనుగోలు చేసి పెట్టుకోవాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జి ఎం సురేష్,శివ, రామకృష్ణ, వెంకటేష్, నంజుండ , సునీల్, హరి తదితరులు పాల్గొన్నారు.

# ఫుల్ నాలెడ్జ్ ఉషశ్రీ..ఇదేనా నీ ఆఫ్ నాలెడ్జ్

-- మాజీ మంత్రి ఉషశ్రీ కు హెచ్చరికలు ఇచ్చిన తెలుగు తమ్ముళ్లు

-- పార్టీపై, మంత్రి పై లేనిపోని ఆరోపణలు చేస్తే సహించమన్న నాయకులు

సోమందేపల్లి మే 14 సీమ వార్త

మండల కేంద్రంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో గురువారం పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర సగర ఉప్పర కార్పొరేషన్ ఛైర్మన్ రంగేపల్లి వెంకటరమణ, మండల కన్వీనర్ వెంకటేష్, నీరుగంటి చంద్ర, రైతు హరికృష్ణలు మాట్లాడుతూ పెనుకొండ నియోజకవర్గంలోని వైసీపీ పార్టీ ఒక నీచమైన రాజకీయానికి శ్రీకారం చుట్టారని గత నెల రోజుల నుంచి ఉషశ్రీ చరణ్ లేని పోని అబద్ధాలు చెప్పడం వైసిపి నేతలను రెచ్చగొట్టి మంత్రి సవిత పై లేనిపోని అబండాలు వేసి వ్యక్తిగత దూషణలకు పాల్పడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో బుధవారం మండల కేంద్రంలోని నల్లగొండ రాయనపల్లి కి చెందిన హరికృష్ణ అనే రైతు పొలానికి సంబంధించి తహసిల్దార్ కార్యాలయంలో పిర్యాదు చేయడం అసత్య ఆరోపణలు చేయడం దుష్ప్రాచారం చేయడం రాజకీయాలు చేయడం మానుకోవాలన్నారు. టిడిపి కార్యకర్త, మంత్రి సవిత అనుచరుడు హరికృష్ణ ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని ఆరోపణలు అవాస్తవమని, హరికృష్ణ తన సొంత పొలంలో ప్రభుత్వ పాసు బుక్కులు పొంది సాగు చేసుకుంటున్నారని స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం విమర్శలు చేయడం తగదని హితవు పలికారు. అసలు నువ్వు "ఫుల్ నాలెడ్జ్" అంటున్నావు ఉషశ్రీ .. ఫుల్ నాలెడ్జ్ ఉండి భూ హక్కులను ఎలా నిర్ణయిస్తారో మీకు తెలియదా అని ప్రశ్నించారు. మేం నీకో ప్రశ్న వేస్తున్నాం..ఒక రైతు ప్రభుత్వ భూమిని పొందాలంటే అనుభవం ఉండాలి లేదా వారసత్వమైనా ఉండాలని ఆ తర్వాత రెవెన్యూ వారు పరిశీలించి ఒక "డి పట్టా" ఇస్తారని డి పట్టా ఇచ్చిన తర్వాత అతనికి సర్వహక్కులు వస్తాయన్నారు. హరికృష్ణ అనే రైతు చట్టప్రకారం మ్యుటేషన్ చేసుకుని పాస్‌బుక్ తెచ్చుకున్నాడన్నారు. నేటి వరకు అనుభవంలో ఉన్నాడని గత 5 రోజులు క్రిందట పొలాన్ని చదును చేసుకుంటుంటే... వైఎస్సార్ పార్టీ గల్లి నాయకులు నీకు ఎలాంటి సమాచారం ఇచ్చారో మాకు తెలియదు కానీ నీకు ఫుల్ నాలెడ్జ్ ఉంది. నువ్వు అబద్ధాలు ప్రచారం చేయడం చాలా నీచమైన పని అన్నారు. దయచేసి రైతుల పట్ల "కబ్జా" అనే పదాన్ని వాడటం మానేయాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కానీ నాయకులు కానీ లేదా మంత్రి అనుచరులు గానీ ఎవరూ కబ్జాలకు పాల్పడలేదు. ఏ పార్టీ అధికారంలో ఉన్న సోమందేపల్లి మండలంలో ప్రశాంతమైన వాతావరణం ఉంటుంది,ప్రస్తుతం ఆ వాతావరణం ఉందన్నారు. దాన్ని చెడగొట్టి గ్రామాల్లో కక్షలు పెంచడానికే మీరు ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారు. ఇది మీకు ఒక హెచ్చరిక అని తెలిపారు.చట్టప్రకారం రెవెన్యూ హక్కులు పొందిన భూమిని కబ్జా అని ఎలా చెప్తారు? అది చట్టప్రకారం క్రిమినల్ చర్య అవుతుంది. మాజీ ప్రజా ప్రతినిధిగా మంత్రిగా పనిచేశారు... రెవిన్యూ రికార్డులు చూడకుండా ఎలా విమర్శిస్తారని గత మీ ప్రభుత్వంలో మీ నాయకులు కనీసం పట్టా లేకుండా భూములు ఎక్కించుకున్న వారు చాలామంది ఉన్నారని చెప్పారు.టీడీపీ పార్టీ నాయకులు అయిన మేము చట్టప్రకారం వెళ్తామే తప్ప, ఇలాంటి నీచమైన రాజకీయాలు చేయమని తెలిపారు. భవిష్యత్తులో పెనుకొండ నియోజకవర్గంలో భూకబ్జాల గురించి మాట్లాడేటప్పుడు ఆలోచించి మాట్లాడాలని హెచ్చరించారు. అనంతరం నీరుగంటి చంద్ర మాట్లాడుతూ నల్లగొంండ్రాయణపల్లి గ్రామ బీసీ యాదవ కులస్తులైన రైతులపై మీరు లేనిపోని ఆరోపణలు చేస్తారా? ఆ కుటుంబాన్ని క్షోభిస్తావా? ఇదేనా మీరు మీ పార్టీ బడుగు బలహీన వర్గాల నాయకులుగా చెప్పుకోవడం? ఒక బీసీ వర్గం పైన ఆరోపణ చేసేటప్పుడు నిజానిజాలు తెలుసుకుని మాట్లాడితే మంచిదన్నారు. గత మూడు రోజులుగా ఆ కుటుంబం ఎంతో క్షోభ అనుభవిస్తోందని వాళ్ళ భూమిలో వాళ్ళు ఉంటూ వాళ్ళు సాగు చేసుకుంటూ ఉంటే మీ నాయకుడి తండ్రి గవర్నమెంట్ లోనే డి-పట్టా ఇచ్చిందని 40 సంవత్సరాలుగా వాళ్ళు ఆ భూమిలో సాగు చేసుకుంటున్నారని అలాంటి కుటుంబం పైన ఆరోపణలు చేయడం మంచిది కాదని ఆ కుటుంబానికి మానసిక క్షోభకు గురి చేయడం చాలా శోచనీయమన్నారు. గ్రామాలలో ఇప్పటికే నువ్వు ఏ పనిపాట లేకుండా చిచ్చులు పెట్టేదానికి ఊరూరు తిరుగుతూ, ఇలాంటి లేనిపోని ఆరోపణలు చేస్తూ ఎంతో ప్రశాంతంగా ఉన్న మా మండలంలో నువ్వు చిచ్చు పెట్టే ప్రయత్నం చేయడం చాలా బాధాకరమన్నారు. ఉషశ్రీ వెంట ఉండే వైసీపీ నాయకులను కూడా ఇదే హెచ్చరిస్తున్నాం.మీరు కూడా ఇలాంటివి ప్రోత్సహిస్తే మీ చిట్టా చాలా ఉందని గత ప్రభుత్వంలో మీరు ఎన్నో అవినీతి,భూ కబ్జాలు చేశారని, అనవసరంగా మా మీద ఆరోపణలు చేస్తున్నారు.ఇప్పటి వరకు ఒక్కటి కూడా నిరూపించలేకపోయారు.మేము రేపటి నుంచి మీ అవినీతి చిట్టాను బయటపెట్టడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.అప్పుడు మీరు ఏం సమాధానం చెబుతారో చూస్తామని మా హరికృష్ణ పైన చేసిన ఆరోపణలకు ఒక్క సాక్ష్యమైనా మీ దగ్గర ఉందా అని అడుగుతున్నాం ఇది ఒక హెచ్చరికగా భావించాలని భవిష్యత్తులో ఇలాంటి లేనిపోని ఆరోపణలు మా పార్టీ పైన గానీ, మా మంత్రి సవితమ్మ పైన గానీ చేస్తే సహించబోమన్నారు.ఇప్పటికే మీరు చాలా తప్పులు చేస్తున్నారు. తప్పుల మీద తప్పులు చేస్తూ మా మండలాన్ని భ్రష్టు పట్టించాలని చూస్తున్నారు,చాలా సౌమ్యమైన మండలం మాది,ఏ పార్టీ అధికారంలో ఉన్నా కూడా ఇలాంటి నీచమైన రాజకీయం మేము ఎప్పుడూ చూడలేదన్నారు.మీరు ఎక్కడి నుంచో వచ్చి, ఈ ప్రాంతంలో ఉండే కొంతమంది చిల్లర గాళ్ళను వెనకేసుకుని ఈ రకమైన ఆరోపణలు చేయడం చాలా సిగ్గుచేటని భవిష్యత్తులో నువ్వు ఇవన్నీ మానుకోకపోతే తీవ్రమైన చర్యలకు మేము కూడా ఉపక్రమించాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ నడిమిపల్లి వెంకటేష్, ఫైవ్ మ్యాన్ కమిటీ సభ్యులు పట్టణ అధ్యక్షులు వడ్డే సూరి, మాజీ ఎంపీటీసీ కిష్టప్ప,రైతు నల్లగొంండ్రాయనపల్లి రైతు హరికృష్ణ, పట్టణ ఉపాధ్యక్షులు ఆకుల రమణ,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## శుభ కార్యక్రమానికి హాజరైన వైకాపా నాయకులు



మడకశిర మే 14 సీమ వార్త

పెనుకొండ లో ఎన్ కన్వెన్షన్ హాల్ లో జరిగిన వైఎస్ఆర్సిపి నాయకులు మాజీ సింగిల్ విండో అధ్యక్షులు రొద్దం లక్ష్మీనారాయణ రెడ్డి అన్న కుమారుడు వినయ్ కుమార్ రెడ్డి వెడ్స్ చందనరెడ్డి రిసెప్షన్ కి హాజరై గురువారంవధూవరులను ఆశీర్వదించిన జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ , రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ఎస్ ఇ సి మెంబర్ వైసిగోవర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి, వారితో పాటు రాష్ట్ర పంచాయతీ రాజ్ కార్యదర్శి నాగభూషణ్ రెడ్డి,మాజీ వక్కలిగా కార్పొరేషన్ డైరెక్టర్ నాగరాజు,.శివ,పట్టణ కన్వీనర్ ఓం కుమార్, పట్టణ ఉపాధ్యక్షులు గోపి, పట్టణ కార్యదర్శి రఘునందన్, సురంగాల నాగరాజు, సోషల్ మీడియా కన్వీనర్ నగేష్, విద్యార్థి విభాగం అధ్యక్షులు వశింబేగ్, వైఎస్ఆర్సిపి నాయకులు అశోక్ రెడ్డి, నరసింహులు, అభిబ్, వెంకటేష్,సురేష్,మాలిక్ భాష, మొదలకు వైఎస్ఆర్సిపి నాయకులు హాజరైనారు.

## కుటుంబ సమేతంగా మంత్రాలయం రాఘవేంద్ర స్వామిని దర్శించుకున్న మార్కెట్ యాడ్ డైరెక్టర్

మడకశిర మే 14 సీమ వార్త



నియోజకవర్గం పరిధిలోని మడకశిర మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కెంచు యాదవ్, కుటుంబ సమేతంగా గురువారం మంత్రాలయంలోని రాఘవేంద్ర స్వామిని దర్శించుకున్నారు. నియోజకవర్గ పరిధిలోని ఆగాలి మండలంలోని కంచెచు యాదవ్, తనవంతుగా సామాజిక సేవ చేస్తూ ప్రతి ఒక్కరికి అనుకూలంగా ఉండడం జరుగుతుంది. ధనవంతుగా కుటుంబ సభ్యులతో మంత్రాలయంలోని రాఘవేంద్ర స్వామిని దర్శించుకోవడం జరిగింది.

## ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయండి

మడకశిర మే 14 సీమ వార్త




నియోజకవర్గ ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు , శాసనసభ్యులు, టి.టి.డి బోర్డు సభ్యులు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు , గుండుమల తిప్పేస్వామి మాజీ శాసనమండలి సభ్యులు, టి.డి.పి రాష్ట్ర ఉపాధ్యక్షులు. పుట్టపర్తిలో శుక్రవారం ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ,కేంద్ర రక్షణ శాఖా మాత్యులు రాజనాథ్ సింగ్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా 'రూ. 1 లక్ష కోట్లతో శ్రీ సత్యసాయి జిల్లాలో అడుగుపెడుతున్న ఏరోస్పేస్ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమంతో పాటు మడకశిర నియోజకవర్గం ఆర్.అనంతపురం వద్ద ఏర్పాటు చేయనున్న రెండు "డిఫెన్స్ ఆయుధాల తయారీ పరిశ్రమలకు" శంకుస్థాపన కార్యక్రమాలను ఉదయం 08.00 గంటలకు నిర్వహించనున్నారు. కావున మడకశిర నియోజకవర్గ వ్యాప్తంగా బస్సుల ద్వారా మరియు వ్యక్తిగత వాహనాల ద్వారా ఈ కార్యక్రమానికి హాజరువుతున్న ప్రజలు, నాయకులు, అధికారులు రేపు ఉదయం 06.00 గంటలకు బయలుదేరి ఉదయం 08.00 గంటలకు పుట్టపర్తికి చేరుకోవాలని ఎం. ఎస్. రాజు గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరూ హాజరుకావాలని ఆకలి మండల కన్వీనర్ తిప్పేస్వామి, సింగల్ విండో అధ్యక్షులు కుమారస్వామి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కంచెచు యాదవ్, తెలిపారు

## సుగవాసి కీ స్వాగతం పలికిన "కాంచన".

.....పార్లమెంటు అధ్యక్షునికి ఘన స్వాగతం పలికిన ఎన్నారై కాంచన రెడ్డి శేఖర్

....నందమూరి తారక రామారావు 104 వ జయంతి వేడుకలు.



టి సుండుపల్లి మే 14సీమ వార్త



పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి, సాప్ చైర్మన్ రవి నాయుడు, రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు, సుండుపల్లి మండలి పార్టీ అధ్యక్షులు చప్పిడి రమేష్ నాయుడు ,భరత్ కుమార్ తదితరులు కువైట్ విచ్చేశారు. తెలుగు దేశం అభిమానులు వెంకట్ కోడూరి, కంచన రెడ్డిశేఖర్,ఉదయ్ ప్రకాష్, దివాకర్, ముస్తాక్ ఖాన్, రెడ్డయ్య చౌదరి, బాలారెడ్డయ్య, బాబు మాలేపాటి, దేవి చౌదరి, మురళి దుగ్గినేని, మస్తాన్, పృథ్వీరాజ్ ఖాదురున్, వేణు రాజు, సలీం భాషా ,నాగేంద్ర,మొహద్,భాషా ఘనంగా స్వాగతం పలికారు. ప్రత్యేకంగా సౌదీ అరేబియా నుంచి ప్రభాకర్ రెడ్డి రావటం విశేషం. 15 వ తారీఖున ఇండియన్ సెంట్రల్ స్కూల్ సాయంత్రం 4.00 గంటలకు కార్యక్రమం ప్రారంభం అవుతుందని ఇప్పటికే సర్వం ఏర్పాట్లు పూర్తి అయ్యాయని నిర్వాహకులు తెలియచేసారు.

## తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఘనంగా స్వాగతం పలికిన జిల్లా టిడిపి అధ్యక్షుడు ఎమ్మెస్ రాజు

మడకశిర మే 14 సీమ వార్త



జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ-విద్య-ఎలక్ట్రానిక్స్ శాఖా మంత్రి మంగళగిరి శాసనసభ్యులు.. యువనేత నారా లోకేష్ కి ఉమ్మడి అనంతపురం జిల్లాకు విచ్చేసిన సందర్భంగా 'పుట్టపర్తి విమానాశ్రయంలో' ఘన స్వాగతం పలికిన జిల్లా టిడిపి అధ్యక్షుడు మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు. రెండు రోజుల పర్యటనలో భాగంగా గురువారం పుట్టపర్తిలో యువ నాయకుడు నారా లోకేష్ ను కలిసి స్వాగతం పలకడం జరిగింది. రెండు రోజులపాటు ఉమ్మడి జిల్లాలో పర్యటిస్తున్న సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు యువ నాయకుడు నారా లోకేష్ పర్యట సందర్భంగా మడకశిర ఎమ్మెల్యే టిటిడి బోర్డు మెంబర్ జిల్లా టిడిపి అధ్యక్షులు ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ఘన స్వాగతం పలికారు.

# ఘనంగా ఆర్యవైశ్యసంఘం కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం

యాడికి మే 14 ( సీమ వార్త )



యాడికి మండల కేంద్రంలోని శ్రీ వాసవి దేవిశెట్టి కళ్యాణ మండపంలో గురువారం ఆర్యవైశ్య సంఘం,ఆర్యవైశ్య మహిళా సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘ కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాడిపత్రి మార్కెట్ యార్డ్ చైర్మన్ భూమా నాగ రాగిణి అనంతపురం, తాడిపత్రి, పెద్దవడుగూరు కమిటీ సభ్యులు హాజరై నూతన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ప్రమాణ స్వీకారం చేసిన ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు బంగారు బాలరామయ్య,కార్యదర్శి గంగవరం పవన్ కుమార్,ట్రెజరర్ భూపాలం సత్యనారాయ ణ,యువజన సంఘ అధ్యక్షుడు జీఎస్టీ రవి,మహిళా సంఘ అధ్యక్షురాలు లావణ్య, గౌరవ అధ్యక్షురాలు దేవిశెట్టి అనురాధ లను దుశ్యాలువాలు, పూలమాలలు, బహుమతులతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమనికి హాజరైన సభ్యులకు విందు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో గాదంశెట్టి, గంగవరం, రవ్వ,భూపాల,తొమ్మంద్రు, మద్దాల,కుటుంబాలతో పాటు ఆర్యవైశ్య సంఘ సభ్యులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## నూతన సీఈఓ ను కలిసిన పెద్ద పుల్లయ్య

యాడికి మే 14 ( సీమ వార్త )



అనంతపురం జిల్లా పరిషత్ కార్యాలయం నందు నూతన సీఈఓ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జజూా విజయలక్ష్మి మేడం గారిని మర్యాదపూర్వకంగా కలిసి పూలబుకే అందజేసి శుభాకాంక్షలు తెలిపిన అనంతపురం డివిజినల్ EXఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ మెంబర్ వీ పెద్ద పుల్లయ్య

## అగాపే ఆశ్రమంలో అన్నదానం





యాడికి మే 14 ( సీమ వార్త )

యాడికి మండలంకేంద్రం కమలపాడు రోడ్డు, రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో పొన్న వరలక్ష్మి 6వ వర్ధంతి నీ జ్ఞాపకం చేసుకుంటూ ఆమె భర్త పొన్నా నల్లపరెడ్డి, కుమారులు జగన్మోహన్ రెడ్డి, సాయికుమార్ రెడ్డి వీరి కుటుంబము అన్నదానం చేశారు. ఆశ్రమంలోని పెద్దలకు అన్నదానం చేయడం ద్వారా ఆమె ఆత్మకు శాంతి చేకూరుతుందని, మా కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని భావించి భోజనాలు సిద్ధం చేయించి, కుటుంబమంతా కలిసి వృద్ధులకు ,నిరాశ్రయులకు భోజనాలు వడ్డించారు. ఇందులో భాగంగా భైపారెడ్డి, మల్లేష్ రెడ్డి పాల్గొన్నారు. ఫౌండర్ ప్రసాద్, ఆశ్రమం లోని వారు ఆనంద వ్యక్తం చేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా వేదిక కార్యక్రమం.: ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

మడకశిర మే 14 సీమ వార్త



ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా వేదిక కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తెలిపారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' ద్వారా నియోజకవర్గ ప్రజలతో నేరుగా మమేకమై వారి విన్నపాలను స్వీకరించారు. అందిన ప్రతి అర్జీపై తక్షణమే స్పందించి, ఎలాంటి అధికారిక జాప్యం లేకుండా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అధికారులకు కఠిన ఆదేశాలు జారీ చేశారు.

## వైసిపి కార్యకర్తను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి



ధర్మవరం రూరల్ మే 14 సీమవార్త :

మండల పరిధిలోని బుడ్డారెడ్డిపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ కార్యకర్త సురేంద్ర గుండెపోటుతో మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి బుద్ధారెడ్డిపల్లి గ్రామానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం కేతిరెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా మీ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి రోగులకు అల్పాహారం పంపిణీ

### - శ్రీ సత్య సాయి సేవ సమితి.

ధర్మవరం రూరల్ మే 14 సీమవార్త :



పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గల 150 మంది రోగులకు, సహాయకులకు శ్రీ సత్య సాయి సేవా సమితి-2 పి ఆర్ టి సర్కిల్ వారు ఉదయం పాలు, బ్రెడ్లు, బిస్కెట్లను నర్సులు, వైద్యుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి ఈ సేవా కార్యక్రమానికి దాతగా విఆర్ఓ బాలయ్య పెనుకొండ వారు వ్యవహరించడం పట్ల ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా పుట్టపర్తి బాబా ఆశీస్సులతో ఇటువంటి సేవా కార్యక్రమాలను నిర్వహించడం మాకేంతో సంతోషంగా ఉందని తెలిపారు. తదుపరి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెంట్ తిపేంద్ర నాయక్ మాట్లాడుతూ శ్రీ సత్య సాయి సేవ సమితి.2 నిర్వాహకులు చేస్తున్న సేవలు ఎంతోమందికి స్ఫూర్తిని ఇస్తాయని తెలుపుతూ ప్రభుత్వ ఆసుపత్రి తరపున వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ సభ్యులు కాకుమాని విద్యాసాగర్, నాగిరెడ్డి, జనార్ధన, రామాంజనేయులు, లక్ష్మీనారాయణ, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి నాయకుల అక్రమ నిర్బంధం ఖండనీయం.

### - బీఎస్పీ జిల్లా అధ్యక్షులు సాకే వినయ్ కుమార్.

ధర్మవరం మే 14 సీమ వార్త :

ధర్మవరం విద్యార్థి నాయకుల్ని అక్రమ నిర్బంధం ఖండనీయం అని, బహుజన సమాజ్ పార్టీ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు సాకే వినయ్ కుమార్ ను పోలీసులు నిర్బంధించడం అన్యాయమని బీఎస్పీ నాయకులు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బత్తలపల్లి పర్యటన సందర్భంగా ప్రజా సమస్యలపై వినతిపత్రం అందజేయడానికి వెళ్లాలనుకున్నప్పటికీ, ముందస్తుగా అదుపులోకి తీసుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని తెలిపారు. శాంతియుతంగా తమ అభిప్రాయాలను తెలియజేయాలనుకున్న విద్యార్థి, యువజన మరియు రాజకీయ నాయకులను అడ్డుకోవడం సరైన విధానం కాదని పేర్కొన్నారు. ముఖ్యంగా సాకే వినయ్ కుమార్ ను లక్ష్యంగా చేసుకుని వ్యవహరించడం బాధాకరమన్నారు. ఈ సందర్భంగా సాకే వినయ్ కుమార్ మాట్లాడుతూ, "ప్రజాస్వామ్యంలో వినతిపత్రం ఇవ్వడం ప్రతి ఒక్క పౌరుడి హక్కు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుకలను నిర్బంధాలతో అణచలేరు. పోలీసు శాఖ చట్టబద్ధంగా వ్యవహరించి ప్రజాస్వామ్య హక్కులను గౌరవించాలి" అని అన్నారు. అక్రమంగా నిర్బంధించిన నాయకులను రాత్రి విడుదల చేసినప్పటికీ, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. అరెస్టు అయిన వారిలో బీఎస్పీ నాయకులు సాకే వినయ్ కుమార్, నారాయణ స్వామి, విద్యార్థి నాయకులు ఎస్ ఎఫ్ ఐ నామాల నాగార్జున, ఎన్ ఎస్ యు ఐ రాయలచెరువు సురేష్, ఏఐఎస్బి సాకే పోతలయ్య, ఆర్ఎస్ఎఫ్ సాకే హరి, పి ఎస్ మంజుల నరేంద్ర, ఏఐఎస్యూ కనుమ దామోదర్ తదితరులు ఉన్నారు.



# ఆరోగ్యశాఖ మంత్రి నేటి నుంచి ధర్మవరంలో పర్యటనలు

### - మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు

ధర్మవరం రూరల్ మే 14 సీమవార్త :



ధర్మవరం ఎమ్మెల్యే,రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ పుట్టపర్తి, ధర్మవరం, అనంతపురం పర్యటన ఉన్నాయని మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 15 (శుక్రవారం) ఉదయం 10:00 గంటలకు పుట్టపర్తి లో ఏరోనాటికల్ డెవలప్మెంట్ అథారిటీ యొక్క ఎయిర్క్రాఫ్ట్ ఇంటిగ్రేషన్ & ఫ్లైట్ టెస్ట్ సెంటర్కు శంకుస్థాపన,మధ్యాహ్నం 3:00 గంటలకు ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో ప్రజలకు అందుబాటు,సాయంత్రం 4:00 గంటలకు ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయుట, సాయంత్రం 5:00 గంటలకు ధర్మవరం పట్టణం, సి ఎన్ బి ఫంక్షన్ హాల్ వద్ద ఉన్న శివాలయం దగ్గరలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద నూతనంగా నిర్మించిన గృహములను ప్రారంభించుట అనే కార్యక్రమాలు ఉంటుందన్నారు. తదుపరి మే 16 (శనివారం)ఉదయం 10:00 గంటలకు ధర్మవరం ఎన్డీఏ కార్యాలయం నందు ఏపీ టీ ఐ డి సి ఓ అధికారులతో ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశం,మధ్యాహ్నం 3:00 గంటలకు అనంతపురం, మన్నిల గ్రామం, శ్రీ కృష్ణ గార్డెన్స్ నందు ఏర్పాటుచేసిన బిజెపి ప్రశిక్షణా కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. కావున మంత్రి పర్యటనలో ఎన్డీఏ నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

# నేటి సమాజంలో యోగ ప్రాముఖ్యత అధికంగా ఉంది

### - యోగా మాస్టర్స్ దాసరి రామన్న, చార గుండ్ల నరేష్

ధర్మవరం రూరల్ మే 14 సీమవార్త :

నేటి సమాజంలో యోగా ప్రాముఖ్యత అధికంగా ఉందని ప్రతి మనిషి యోగాను అభ్యసించుకోవాలని యోగా మాస్టర్ దాసరి రామన్న, చారగుండ్ల నరేష్, ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని శివానగర్ మున్సిపల్ హైస్కూల్లో శివ సాయి యోగ సెంటర్లో వేసవి కాలంలో ఉచిత యోగ సమ్మర్ క్యాంపును నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ తరగతులు మే 31వ తేదీ వరకు నిర్వహిస్తామని తెలిపారు. శిక్షణ ముగిసిన తర్వాత ప్రభుత్వం ద్వారా సర్టిఫికెట్లను పంపిణీ చేస్తామని తెలిపారు. ఉదయము సాయంత్రం వేళల్లో ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని, దీనికి విశేష స్పందన రావడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్త చేశారు. నిష్ణాతులైన యోగా మాస్టర్ల చేత సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతోనే ఉచిత యోగా శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని తెలిపారు. వయసుతో నిమిత్తం లేకుండా చిన్న వయసు నుంచి ముసలి వయసు వరకు కూడా ఈ యోగా తమ ఆరోగ్యమును పదిలంగా ఉంచుతుందని తెలిపారు. ఈ శిక్షణ తరగతులలో ముఖ్యంగా ధ్యానము ప్రాణాయామము సూర్య నమస్కారాలు నేర్పించడమే కాకుండా కుటుంబం పట్ల గౌరవము, సామాజిక విలువలు, పెద్దలపట్ల వారి ప్రవర్తన తీరు మొదలగు అంశాలపై కూడా శిక్షణ ఇస్తామని తెలిపారు. ప్రస్తుతం పట్టణములో ప్రభుత్వ ఆదేశాల మేరకు కళాజ్యోతిలోని సాంస్కృతిక మండలి లో, శివానగర్లోని మున్సిపల్ హైస్కూల్లో, ఆర్టీసీ బస్టాండ్ యశోద కిడ్స్ కాన్సెప్ట్ స్కూల్లో మే 1వ తేదీ నుంచి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమం శ్రీ సత్య సాయి జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు గాజుల సోమేశ్వర్ రెడ్డి, సాంస్కృతిక మండలి అధ్యక్షులు సత్రశాల ప్రసన్నకుమార్, కార్యదర్శి సోలిగాళ్ళ వెంకటేశులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని తెలిపారు.



## తాడిపత్రిలో విశ్వ విజేత హవా

# ఏపీఆర్జేసీ సెట్లో టాప్ ర్యాంకులు

తాడిపత్రి మే 14 సీమ వార్త :




తాడిపత్రి పట్టణం మరోసారి విద్యారంగంలో తన ప్రతిభను చాటుకుంది. యల్లనూరు రోడ్డు, జయ నగర్ కాలనీ 7వ అడ్డరోడ్డులో ఉన్న శ్రీ విశ్వ విజేత ఐఐటి ఫౌండేషన్ ట్యుటోరియల్స్ విద్యార్థులు తాజాగా వెలువడిన ఏపీఆర్జేసీ సెట్ ఫలితాల్లో అద్భుత విజయం సాధించి సంస్థ పేరును నిలబెట్టారు. ఈ పరీక్షలో సంస్థకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించి ప్రభంజనం సృష్టించారు. కె. జగదీష్ -- 150 మార్కులకు గాను 125 మార్కులు సాధించి రాష్ట్రంలో 331వ ర్యాంకు సాధించాడు. కె. తాతవిక -- 121 మార్కులతో 427వ ర్యాంకు కైవసం చేసుకుంది. వై. సాయి యువన్ సందేశ్ -- 105 మార్కులు సాధించి 1201వ ర్యాంకు తో రాణించాడు. విద్యార్థుల ఈ విజయంపై శ్రీ విశ్వ విజేత ఐఐటి ఫౌండేషన్ ట్యుటోరియల్స్ కరస్పాండెంట్ కందుల నరేష్ కుమార్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. "మా విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదివి ఈ స్థాయి ఫలితాలు సాధించారు. వారి కృషికి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వానికి ఇది నిదర్శనం. భవిష్యత్తులో వీరు మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నాం" అని ఆయన అన్నారు.

ఈ ఫలితాలతో కోచింగ్ సెంటర్లో సంబరాలు నెలకొనగా, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. తాడిపత్రి విద్యారంగానికి ఈ విజయం గర్వకారణంగా నిలిచిందని స్థానికులు పేర్కొన్నారు.

## అన్నదానం చేయుటలోనే నిజమైన సంతృప్తి

### - రజిని ట్రస్ట్, రక్త బంధం ట్రస్ట్ అధ్యక్షులు కన్నా వెంకటేష్

ధర్మవరం రూరల్ మే 14 సీమవార్త :



అన్నదానం చేయుటనే నిజమైన సంతృప్తి ఉంది అని, అన్ని దానముల కన్నా అన్నదానం మహాదానమని రజనీ ట్రస్ట్, రక్త బంధం ట్రస్ట్ అధ్యక్షులు కన్నా వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో 130 మందికి (348 వ సారి) అల్పాహారమును పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. ఈ అల్పాహారానికి దాతలుగా కొప్పరపు శ్రీనివాసరావు, భార్య లలిత వారి వివాహపు రోజు సందర్భంగా వ్యవహరించడం జరిగింది అన్నారు. వారికి ట్రస్టు తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. అంతేకాకుండా ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలు శివరాజు.. ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్, వారి కుటుంబ సభ్యులకు కూడా కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కేతా లోకేష్, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల

మడకశిర మే 14 సీమ వార్త



సాక్షర భారతి అధికారి సూర్యనారాయణ కుమార్తె వివాహానికి అనివార్య కారణాలవల్ల ఆరోజు హాజరు కాకపోవడంతో గురువారం పట్టణంలోని సూర్యనారాయణ స్వగృహంలో నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు డాక్టర్ శ్రీనివాస్ మూర్తి. నియోజకవర్గ పరిధిలోని అమరాపురం మండలం హేమావతి గ్రామం సూర్యనారాయణ కుమార్తె వివాహానికి అనివార్య కారణాలవల్ల హాజరుకా లేనందున మడకశిర పట్టణం తలారి వీధి నందు సూర్యనారాయణ నివాసానికి వెళ్లి నవ వధూవరులను ఆశీర్వదించిన టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి . ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు శ్రీనివాస్ మూర్తి, కన్వీనర్ , ఈరన్న సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి భరత్, ఉపాధ్యాయులు భూతన్న, రవికుమార్ పాల్గొన్నారు.

# జూన్ 1 నుంచి హెల్మెట్ తప్పనిసరి: బళ్లారిలో అవగాహన బైక్ ర్యాలీ





**బళ్లారి, మే 14 సీమవార్త:** రహదారి భద్రతపై అవగాహన కల్పించడం, ప్రజల ప్రాణాలను కాపాడటం లక్ష్యంగా, బళ్లారి జిల్లా పోలీస్ శాఖ మరియు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణంలో హెల్మెట్ అవగాహన ప్రచారం, హెల్మెట్ల పంపిణీ మరియు బైక్ ర్యాలీ కార్యక్రమాలను నిర్వహించారు. జిల్లాధికారి నాగేంద్ర ప్రసాద్.కె. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి, "హెల్మెట్ ధరించడం ప్రతి ద్విచక్ర వాహనదారుడి బాధ్యత. ప్రజల రక్షణ కోసమే ఈ చట్టం రూపొందించబడింది, ప్రతి ఒక్కరూ దీనిని ఖచ్చితంగా పాటించాలి" అని అన్నారు. జూన్ 1 నుంచి జిల్లా వ్యాప్తంగా హెల్మెట్ ధరించడాన్ని తప్పనిసరి చేస్తున్నామని, హెల్మెట్ నుండి మినహాయింపు కోరడం అంటే ప్రాణ భద్రతను నిర్లక్ష్యం చేయడమేనని ఆయన అభిప్రాయపడ్డారు. జిల్లా న్యాయ సేవల అథారిటీ సభ్య కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి రాజేష్ ఎన్. హోసమనే మాట్లాడుతూ, ప్రజలు తమ మొబైల్ ఫోన్లకు ఇస్తున్నంత భద్రతను తమ ప్రాణాలకు ఇవ్వకపోవడం విచారకరమని అన్నారు. "మనం బతికి ఉంటేనే మన కుటుంబంతో, సమాజంతో కలిసి ఉండగలం. ప్రాణాలను కాపాడటానికి హెల్మెట్ ధరించడం ఒక సులభమైన మార్గం,"అని చెప్పారు.గత మూడేళ్లలో జిల్లాలో బైక్ ప్రమాదాల్లో 462 మంది మరణించడం ఆందోళన కలిగిస్తోందని జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ డాక్టర్ సుమన్ డి. పెన్నేకర్ అన్నారు. "ప్రతి రెండు రోజులకు ఒకరు మరణిస్తున్నారు, ప్రాణాలను కాపాడటానికి హెల్మెట్ ధరించడం ఒక ముఖ్యమైన చర్య," అని ఆమె పేర్కొన్నారు. అనారోగ్యం లేదా వైకల్యం వంటి కారణాలతో ప్రజలు హెల్మెట్ ధరించడం మానవద్దని జిల్లా పంచాయత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి మహమ్మద్ హారిస్ సుమేర్ విజ్ఞప్తి చేశారు.

అంతకుముందు, 'హెల్మెట్ ధరించండి -- ప్రా?

# హిజాబ్ నిషేధాన్ని ఎత్తివేసినందుకు ప్రభుత్వానికి ముస్లిం మహిళలు కృతజ్ఞత

**బళ్లారి, మే 14 సీమవార్త:**

రాష్ట్రంలో గత బిజెపి ప్రభుత్వం. ముస్లిం మహిళలు ధరించే హిజాబ్ నిషేధం సమయంలో ముస్లిం మహిళలు మానసికంగా, సామాజికంగా చాలా బాధపడ్డారని మహిళా ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. హిజాబ్ కేవలం ఒక వస్త్రం మాత్రమే కాదు, అది సంస్కృతి, వారసత్వం, ఆత్మగౌరవం మత విశ్వాసానికి ప్రతీక. అయితే, గత బీజేపీ ప్రభుత్వం రాజకీయ లబ్ధి కోసం హిజాబ్, కులం, ట్రిపుల్ తలాక్ వంటి సున్నితమైన అంశాలను ఉపయోగించి సమాజంలో విభజన, అశాంతి



సృష్టించడానికి ప్రయత్నించిందని వారు ఆరోపించారు. ప్రస్తుత ముఖ్యమంత్రి సిద్దరామయ్య, ఉప ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం, ముస్లిం మహిళల మనోభావాలను గౌరవిస్తూ హిజాబ్ నిషేధాన్ని ఎత్తివేయడం స్వాగతించదగిన చర్య అని పేర్కొంది.

ఈ నిర్ణయం మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని, సమానత్వాన్ని, గౌరవప్రదమైన జీవితంపై ఆశను పెంచింది. రాజ్యాంగ విలువలను నిలబెట్టి, అన్ని వర్గాలను సమానంగా చూసే ప్రభుత్వాన్ని తాము ఎల్లప్పుడూ గౌరవిస్తామని, మద్దతు ఇస్తామని మహిళలు తెలిపారు.

## నిర్మిత సమయంలోపు అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

**- : జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్**

**అనంతపురం, మే 14 :సీమ వార్త**



– లినిర్మిత సమయంలోపు అభివృద్ధి పనులను పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం రూరల్ మండలంలోని



కందుకూరు గ్రామంలో ఉన్న అహుడాకు సంబంధించిన ఎంఐజి లేఅవుట్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అహుడాకు సంబంధించిన ఎంఐజి లేఅవుట్ లో అభివృద్ధి పనులను వేగవంతంగా చేపట్టాలని, కాంట్రాక్టర్లు నిర్ణీత సమయంలో పనులను పూర్తిచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అహుడా ఈఈ దుష్యంత్, ఇంచార్జి తహసీల్దార్ అరుణ, ఆర్ఐ సందీప్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## కొర్లగుంది లో అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

**బళ్లారి, మే14 సీమవార్త:**



తాలూకాలోని మోకా పోలీస్ స్టేషన్ పరిధిలోని కోర్లగుంది గ్రామంలో పోలీసులు, ఆహార మరియు పౌర సరఫరాల శాఖ అధికారులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో అక్రమంగా నిల్వ ఉంచిన చౌక డిపోల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.

రేషన్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచుతున్నారనే నిర్దిష్ట సమాచారం ఆధారంగా అధికారులు గ్రామంలోని హాలు బసవేశ్వర ఆలయం సమీపంలోని ఖాళీ స్థలంపై దాడి చేశారు. ఈ సందర్భంగా, వివిధ సంచులలో నిల్వ ఉంచిన సుమారు 27.40 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అక్కడికక్కడే గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న బియ్యం అంచనా విలువ ?63,480 అని అధికారులు తెలిపారు. ప్రభుత్వం పేదలకు పంపిణీ చేయాల్సిన రేషన్ బియ్యాన్ని అక్రమంగా సేకరించి వేరే చోటికి తరలిస్తున్నారనే అనుమానంతో అధికారులు ఈ కేసుపై దర్యాప్తు కొనసాగిస్తున్నారు. బియ్యాన్ని ఎక్కడి నుంచి తీసుకువచ్చారు, ఇందులో ఎవరు పాలుపంచుకున్నారు, ఏ ఉద్దేశంతో సేకరించారు అనే విషయాలపై సమాచారం సేకరిస్తున్నారు. ఈ ఆపరేషన్‌లో మోకా పోలీస్ స్టేషన్ సిబ్బంది, ఆహార శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ కేసులో చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు, మరియు ప్రభుత్వ రేషన్ ధాన్యాన్ని అక్రమంగా సేకరించి అమ్మడం చట్టవిరుద్ధమని అధికారులు హెచ్చరించారు.

# సిద్దార్థ నగర్ మౌలిక సదుపాయాల సమస్యలకు తక్షణ పరిష్కారం: ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి




**బళ్లారి, మే14 సీమవార్త:**

నగరంలోని 21వ వార్డు పరిధిలో ఉన్న సిద్ధార్థ నగర్ నివాస ప్రాంతాన్ని నగర ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి గురువారం సందర్శించి, స్థానికుల సమస్యలను సావధానంగా విన్నారు. రోడ్లు, తాగునీరు, విద్యుత్ కనెక్షన్లు, వీధి దీపాలు మరియు పారిశుధ్యానికి సంబంధించిన పలు సమస్యలను స్వయంగా పరిశీలించిన అనంతరం, సంబంధిత అధికారులకు తక్షణమే చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. ప్రాథమిక మౌలిక సదుపాయాల కొరత కారణంగా ప్రజలు చాలా కాలంగా ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. కొన్ని వీధుల్లో రోడ్లు పూర్తిగా దెబ్బతినడంతో, వర్షాల సమయంలో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని వారు తెలిపారు. అనేక ప్రాంతాల్లో తాగునీటి సరఫరా సరిపడా లేకపోవడంతో నివాసితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనికి స్పందిస్తూ, నివాస ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను కల్పించడమే తమ ప్రభుత్వ ప్రాధాన్యత అని ఎమ్మెల్యే భరత్ రెడ్డి పేర్కొన్నారు. రోడ్ల మరమ్మతులు, తాగునీటి వ్యవస్థ మెరుగుదల, విద్యుత్ స్తంభాల ఏర్పాటు మరియు వీధి దీపాల అమరిక వంటి అవసరమైన పనులను వీలైనంత త్వరగా ప్రారంభించాలని ఆయన అధికారులను ఆదేశించారు. పారిశుధ్య సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించిన ఆయన, మురుగునీటి పారుదల మరియు చెత్త నిర్వహణ వ్యవస్థలను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ప్రజల సమస్యలకు స్పందిస్తూ, అవసరమైన పనులన్నింటినీ దశలవారీగా పూర్తి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు చనల్ శేఖర్, పంపయ్య హిరేమఠ్, సోమన్న, పరశురాము, విజయలక్ష్మి, శేఖర్, షామ్, వాణి, పంపన్న, పరశురాముడు, హొన్నప్ప తదితరులు పాల్గొన్నారు. వీరేష్, శివరాజ్ తదితర అధికారులు మరియు వివిధ శాఖలకు చెందిన సిబ్బంది కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## పదిలో 596 మార్కులతో రైతు బిడ్డ శ్రీవర్ధిని సత్తా: కర్నూలు కలెక్టర్ చేతుల మీదుగా సన్మానం

**తాడిపత్రి మే 14 సీమ వార్త :**



పదవ తరగతి పరీక్షల్లో 596 మార్కులు సాధించి రైతు బిడ్డ అవ్వ శ్రీవర్ధిని సత్తా చాటింది. ఆమెను కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. సిరి, ఐఏఎస్ చేతుల మీదుగా సన్మానించారు. తాడిపత్రి మండలం యర్రగుంట్లపల్లి గ్రామానికి చెందిన రైతు కిషోర్ రెడ్డి, తల్లి కృష్ణవేణి దంపతుల కూతురు శ్రీవర్ధిని మార్చి 2026లో జరిగిన ఎస్ఎస్‌సీ పరీక్షల్లో 600కు గాను 596 మార్కులు సాధించి సంచలనం సృష్టించింది. కర్నూలు జిల్లా మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం స్కూల్, ఎ క్యాంప్‌లో చదువుతున్న ఆమె ప్రైవేట్ మేనేజ్‌మెంట్ పాఠశాలల విభాగంలో జిల్లాలో 2వ ర్యాంక్ సాధించింది. స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ ఎ. సిరి, ఐఏఎస్ శ్రీవర్ధినికి "సర్టిఫికెట్ ఆఫ్ ఎక్స్ లెన్స్ - 2026" ప్రశంసాపత్రం అందజేసి శాలువాతో సత్కరించారు.

ఈ సందర్భంగా విద్యార్థిని శ్రీవర్ధిని మాట్లాడుతూ, "నా లక్ష్యం ఐఏఎస్ సాధించి కలెక్టర్ కావడం. ప్రజల కష్టాలు నేరుగా తెలుసుకొని వాటిని పరిష్కరించాలని ఉంది. పల్లె ప్రాంతాల అభివృద్ధికి, విద్యకు పెద్దపీట వేసే అధికారిని కావాలని కోరుకుంటున్నాను. నా తల్లిదండ్రుల కష్టానికి నిజమైన ప్రతిఫలం ప్రజా సేవ చేయడం ద్వారానే ఇవ్వగలను" అని తెలిపింది. వ్యవసాయం చేసుకుంటూ కష్టపడి కూతురిని చదివించిన తల్లిదండ్రుల కృషి, ఉపాధ్యాయుల సహకారంతోనే ఈ ఘనత సాధ్యమైందని శ్రీవర్ధిని పేర్కొంది. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరి తల్లిదండ్రులకు, గ్రామానికి పేరు తేవాలనేది తన లక్ష్యమని చెప్పింది. శ్రీవర్ధిని సాధించిన విజయం రైతు కుటుంబాలకు స్ఫూర్తిగా నిలుస్తోందని గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందించారు.

## బడిబాటతో విద్యార్థుల నమోదు ఎంఈఓ -2



**టి.సుండుపల్లె, మే 14 సీమ వార్త**

మండల పరిధిలోని పూజారివాండ్లపల్లె, కొత్తకుంట హరిజనవాడ, ఎస్..రెడ్డిగారి పల్లెలలో గురువారం బడి పిలుస్తోంది బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకటో తరగతి నుంచి ఆరవ తరగతి వరకు చేరాల్సిన విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు తల్లిదండ్రులు, విద్యార్థులకు అవగాహన కల్పించారు.మండల విద్యాశాఖ అధికారి-2 రవీంద్ర నాయక్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుంతరాచపల్లె ఉపాధ్యాయులు, సి.ఆర్.ఎం.టి సభ్యులు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి విద్యార్థుల నమోదు కోసం ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న విద్యా సదుపాయాలు, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమానికి గ్రామ ప్రజలు సహకరించారు.

## పుట్టపర్తి ఎయిర్ పోర్ట్ లో... లోకేష్ కు స్వాగతం పలికిన రాయల.



**పుట్టపర్తి మే 14 సీమ వార్త.**

పుట్టపర్తి విమానాశ్రయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య ఐటి శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ బాబు ని మర్యాదపూర్వకంగా కలిసి అనంతపురం అర్బన్ నియోజకవర్గ క్యాడర్ సమావేశానికి విచ్చేయుచున్న సందర్భంగా మాజీ కాపు కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రైలు మురళి స్వాగతం పలికారు.

## మారెమ్మ గుడి ప్రహరీగోడ నిర్మాణానికి ఎమ్మెల్యే కందికుంట విరాళం..

**గాండ్లపెంట, మే14 సీమవార్త....**



మండలంలోని బనాన్ చెరువు పల్లి గ్రామంలో ఇటీవల గ్రామస్తులు మారెమ్మ గుడి నిర్మాణాన్ని చేపట్టారు. అయితే గుడి చుట్టూ ప్రహరీ కూడా నిర్మాణం కోసం కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ రూ. లక్ష రూపాయలు విరాళం అందజేశారు. ఈ మొత్తాన్ని బుధవారం రాత్రి తెదేపా మాజీ మండల కన్వీనర్ కొండయ్య గ్రామానికి వెళ్లి మారెమ్మ గుడి నిర్వాహకులకు అందజేశారు. గతంలో ఎమ్మెల్యే గ్రామస్తులకు ఇచ్చిన హామీ మేరకు పై మొత్తాన్ని ప్రహరీ గోడ నిర్మాణం కోసం నగదును అందజేసినట్లు మాజీ మండల కన్వీనర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.